## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

## వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

**బులెటిన్ నెం. XXXII/20/2021**

# రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**తేది: 13.03.2021 (శనివారం) నుండి 17.03.2021 (బుధవారం) వరకు**

## గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

## భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

## గత మూడు రోజుల వాతావరణం:

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉంది. పగటి ఉష్ణోగ్రతలు 32-38 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 17-22 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

## రాబోవు ఐదు రోజుల వాతావరణం:

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉండవచ్చును. పగటి ఉష్ణోగ్రతలు 34-41 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 19-23 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

### వరి:

- ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి నారుమళ్ళలో అగ్గి తెగులు సోకుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు ట్రైసైక్లాజోల్ 0.5 గ్రా. లేదా ఐసోప్రొథైయోలిన్ 0.5 మి.లీ. లేదా కాసుగామైసిన్ 2.5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.



వరిలో అగ్గి తెగులు

### మొక్కజొన్న:

- రబి మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించినట్లుగా గమనించడమైనది. నివారణకు,
  - విషపు ఎర తయారు చేసుకోవడానికి గాను 10 కిలోల వరి తవుడులో 2 కిలోల బెల్లంను కలిపి 2-3 లీ నీటిని చేర్చి సుమారు 12 గంటల పాటు పులియనిచ్చి మరుసటిరోజు 100 గ్రా. థైడికార్బ్ ను కలుపుకొని ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలుగా చేసి మొక్క సుడులలో వేసుకోవాలి.

– ఎమమేక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా. లేదా థైమేమిథాక్సాన్ 9.5% + లామ్డసైహాలోత్రిన్ 12.6% - 0.5మి.లీ. లేదా క్లోరాన్‌ట్రనిలిప్రోల్ 0.3 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.



మొక్కజొన్నలో కత్తెర పురుగు

## వేరుశనగ:

- వేరుశనగలో పొగాకు లద్దె పురుగు గమనించినట్లైతే, నివారణకు 1.0 మి.లీ. నోవాల్యూరాన్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- వేరుశనగలో మొదలు కుళ్ళు తెగులు గమనించినట్లైతే, నివారణకు 2 గ్రా. కార్బండజిమ్ + మ్యాంకోజేబ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళు తడిచేలా పోయాలి.
- వేరుశనగలో మొవ్వ కుళ్ళు తెగులు గమనించినట్లైతే, నివారణకు 0.5 గ్రా. థయోమిథాక్సమ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.



వేరుశనగలో పొగాకు లద్దెపురుగు



వేరుశనగలో మొవ్వకుళ్ళు తెగులు

## కుసుమ:

- కుసుమలో పేనుబంక గమనించినట్లైతే, నివారణకు 2.0 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.6 మి.లీ. మోనోక్రొటోఫాస్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.



కుసుమలో పేనుబంక

## శనగ:

- శనగలో ఎండు తెగులు గమనించడమైనది. , నివారణకు నేలలో తేమ శాతం తగ్గినప్పుడు పంట నీటి ఎద్దడికి గురికాకుండా నీటి తడి ఇవ్వాలి.

## కూరగాయలు:

- నారుమడి దశలో ఉన్నటువంటి కూరగాయ పంటలలో వేరుకుళ్ళు గమనించడమైనది. నివారణకు 3 మి.లీ. కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి వేర్లు తడిచేలా పోయాలి.
- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు గమనించడమైనది. నివారణకు,
  - లింగాకర్షక బుట్టలను అమర్చి పురుగు యొక్క ఉదృతిని పర్యవేక్షించుకోవాలి.
  - పురుగు సోకిన కొమ్మలను త్రుంచి నాశనం చేయాలి.

– 2 మి.లీ. ప్రొఫెనోఫాస్ లేదా 0.4 గ్రా. ఇమమెక్టిన్ బెంజోయేట్ మందును ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

- కూరగాయ పంటలలో పొగాకు లద్దెపురుగు గమనించినట్లైతే, నివారణకు 1.25 మి.లీ. నోవాల్యూరాన్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో సెర్కోస్పోరా ఆకుమచ్చ తెగులు గమనించినట్లైతే, నివారణకు 2 గ్రా. కార్బెండజిమ్ + మాంకోజెబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో బాక్టీరియా ఆకుమచ్చ తెగుళ్ళు గమనించినట్లైతే, నివారణకు 30 గ్రా. కాపర్ఆక్సిక్లోరైడ్ + 1 గ్రా. ప్లాంటమైసిన్ మందును 10 లీటర్ల నీటికి కలిపి వారం వ్యవధితో రెండుసార్లు పిచికారి చేయాలి.
- మిరపలో తామర పురుగులు గమనించినట్లయితే నివారణకు, 0.3 మి.లీ. స్పైనోసాడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- క్యాబేజీ మరియు కాలీఫ్లవర్ పంటలలో పేనుబంక గమనించడమైనది. నివారణకు 0.3 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- క్యాబేజీ రెక్కల పురుగు గమనించడమైనది. నివారణకు, 0.3 మి.లీ. స్పినోసాడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.



మిరపలో సెర్కోస్పోరా ఆకుమచ్చ తెగులు



మిరపలో తామర పురుగుల వల్ల పైముడత

## మామిడి:

- మామిడిలో పిందె రాలటం గమనించడమైనది. నివారణకు, 2 మి.లీ. నాఫ్తలీన్ అసిటిక్ ఆమ్లం మందును 10 లీటర్ల నీటికి కలిపి 15రోజుల వ్యవధితో రెండుసార్లు పిచికారి చేయాలి.

- మామిడిలో తేనె మంచు పురుగు, పిండి నల్లి మరియు పొలుసు పురుగుల ఉధృతి గమనించడమైనది. నివారణకు, 0.3 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ మందును + 2.5 మి.లీ వేపనూనెను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.




మామిడిలో తేనెమంచు పురుగు

## పశుపోషణ:

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు
  - కోళ్ళలో కొక్కెర తెగులు, గొర్రెలలో చిటుకు, మశూచి వ్యాధి మరియు PPR
  - ఆవులు మరియు గేదెలలో గొంతువాపు వ్యాధి, గొంతు మరియు గాలికుంటు వ్యాధి, సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం, వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్
ఫోన్. నెం 040-24016901